# చదువే ధ్యేయంగా ముందుకు సాగాలి



2 లో

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 15 నవంబరు, 2025 | పేజీలు : 08

### గ్రంథాలయాల ఉపయోగంతో

# ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మెదక్ ఎంపి రఘునందన్ రావు



**ప్రజాపక్షం/మెదక్ :** నిరుద్యోగులు,విద్యార్థిని,విద్యార్థులు గ్రంథాలయాన్నీ ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, నాడు పుస్తకాలు దొరకని పరిస్థితి ఉండేదని, ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ తో పాటు అనేక రకాల పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు హాజరయ్యారు. ముందుగా ఎంపి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తను 5 లక్షల విలువగల పుస్తకాలు జిల్లా గ్రంథాలయానికి అందించడానికి సిద్ధంగా ఉన్నానని, వాటికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రంథాలయ కార్యదర్శికి సూచించారు. మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రంథాలయాల విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ గ్రంథాలయంలో చాలామంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలుపుతున్న అన్నారు.విద్యార్థులు తమ చదువుల్లో, పోటీ పరీక్షల్లో మాత్ర మేకాదు, వ్యక్తిత్వ వికాసంలో కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు, నూతన విషయాలు,వివిధ సమాచార వనరులు, ప్రయోగనలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. గ్రంథాలయంలో విద్యుత్ సమస్యతో పాటు గ్రంథాలయ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి సహకరించాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తాయనీ,అన్ని వయస్సుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు, ఉపయోగపడుతాయన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, నాయకులు నందారెడ్డి, రంజిత్ రెడ్డి,సతీష్,శ్యామ్ సుందర్, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంద శాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం / జనగామ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రౌండింగ్ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పట్ల ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్‌డిఓలు, హౌసింగ్ పిడి, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వయించారు. ముందుగా మండలాల వారిగా ఇళ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనన్నారు. ఎందుకు నిర్మాణం చేపట్టలేదనే విషయాన్ని కూడా క్షేత్ర స్థాయిలో లబ్ధదారులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యను తెలుసుకోవాలన్రాను. ఎస్‌హెచ్‌జి గ్రూప్‌ల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించి నిర్మాణం ప్రారంభించేలా పేద లబ్ధిదారులకు సహాకారం అందించాలన్నారు. మార్కింగ్ చేసినప్పటికి బేస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడాలని, నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. సూర్యపేట నుండి వస్తున్న ఇసుకను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించాలని మైనింగ్ ఏడిని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి సంబందించ లబ్ధిదారుల వెరిఫికేషన్ రేపటి లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



### సిసి కెమెరాలతోనే..

# నేరాల నియంత్రణ సాధ్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేరాల నియంత్రణ కు సీసీ కెమెరాలతోనే సాధ్యమని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాశీంపల్లిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన నూతన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేరాల నియంత్రణ సీసీ కెమెరాలు తోనే సాధ్యమని, నేరం జరిగిన వెంటనే సీసీ కెమెరా ద్వారా నిందితులను వెంటనే గుర్తించి శిక్ష పడే విధంగా ఉపయోగపడుతుందని అన్నారు. భూపాలపల్లి పట్టణంలో నేరాలు, ప్రమాదాలు,అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఆధునిక సీసీ కెమెరాల వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. కాశీంపల్లి ప్రాంతంలో పోలీసుల సూచన మేరకు ఏర్పాటు చేసిన ఈ 16 నూతన సిసి కెమెరాలు పోలీసులు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయని, ప్రతి వీధి మూలలో భద్రతా వలయం ఏర్పడి ప్రజలు నిశ్చింతగా జీవించేందుకు ఇవి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మినీ సారస్ మేళాను ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్, నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ సరస్ ఫెయిర్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన చేనేత, హస్తకళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల మినీ సరస్ ఫెయిర్2025 ను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాల కోసం ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. స్టాళ్లను పరిశీలించి ప్రదర్శన, విక్రయించే వస్తువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన 62 ఉత్పత్తులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు 40 స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ డిఆర్డిఓ మేన శ్రీను కలెక్టర్ కు వివరించారు. సేంద్రియ ఉత్పత్తులు, పిండి వంటలు, మిల్లెట్ ఉత్పత్తులు, రెడీమేడ్ గార్మెంట్స్, చేనేత ఉత్పత్తులు, తదితర స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మినీ సరస్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శాలువాతో సన్మానించారు. మినీ సరస్ ఫెయిర్ ను ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని, హనుమకొండ, వరంగల్,జనగామ,మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన 62 ఉత్పత్తులను స్టాల్స్ లో ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, మెప్మా పీడీ జోనా, నాబార్డ్ ఏజీఎంలు చంద్రశేఖర్, చైతన్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, అడిషనల్ డిఆర్డిఓ సెర్ప్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ డిపిఎంలు, ఏపీఎంలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానం

### ముచ్చిపర్తిలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే జిఎస్ఆర్



**ప్రజాపక్షం/చిట్యాల:**భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ముచ్చిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారుల దంపతులను ఇంటిలోకి ప్రవేశింపజేశారు.అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఇచ్చిందని మిగతా ఆయన సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు త్వరలోనే అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధి శూన్యమని, 1890 ఇండ్లు మంజూరు చేసి పూర్తికాకుండా మొండి గోడలతో కుక్కలు, పందులు పడుకుంటున్నాయని ఎద్దేవ చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని కొన్నిచోట్ల ఇండ్లు పూర్తి అయ్యావని, కొన్నిచోట్ల పూర్తవుతున్నాయని మిగతా ఇల్లులు కూడా నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. మండలంలో మొత్తం 435 ఇండ్లు మంజూరు కాగా 290 ఇండ్లు పని పూర్తి కావచ్చయని మిగతా ఇండ్లను కూడా త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా పూర్తి చేస్తామని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థిని ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్లో తిరుపతి తహసిల్దార్ ఇమాన్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ అయిత రామకృష్ణ, హౌసింగ్ అధికారులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి నల్ల రాజేందర్రెడ్డి జైపాల్ రెడ్డి సంతోష్, రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన సిబిఐ లక్ష్మి నారాయణ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఓబుల్ కేశవాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు కావ్య, హారిక, ఉమామహేశ్వరి, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. వీరికి జనగామ పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో జరిగిన వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవంలో మాజీ సీబీఐ జేడీ లక్ష్మి నారాయణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం నిమ్మ వాసుదేవ రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.

## టేబుల్ టెన్నిస్ అండర్ 17, 14 బాల బాలికల క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/కొండపాక:** ఇటీవల మెదక్‌లో నిర్వహించిన 69వ ఎస్‌జిఎఫ్ క్రీడల్లో ఉమ్మడి మెదక్ జిల్లా టెన్నిస్ అండర్ 17,14 బాల బాలికల క్రీడాకారుల ఎంపికలలో కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఎంఈఓ బచ్చలి సత్తయ్య, పాఠశాల పిటి రాజకుమార్ తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో ఛాంపియన్‌గా గౌతమ్ కుమార్, ద్వితీయ స్థానంలో భరద్వాజ్, తృతీయ స్థానంలో జిషాన్ అలీ ఎంపికయ్యారు.వీరు డిసెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొని ఆడనున్నారు. అండర్ 14 బాలికల విభాగంలో భానుప్రియ అత్యంత ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచి ఉమ్మడి మెదక్ జిల్లా తరపున త్వరలో రంగారెడ్డి జిల్లా మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ప్రతిభ కనబరిచి రాస్తే స్థాయికి ఎంపికైన విద్యార్థులని ఎంపికైన విద్యార్థులను చక్కటి శిక్షణను ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్‌ను ఎంఈఓ అభినందించారు.త్వరలో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# స్కూటీని ఢీ కొట్టిన గూడ్స్ వ్యాన్

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గూడ్స్ వ్యాన్ స్కూటిని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లికి చెందిన బిర్రు రవి, రాపాక వినోద్ ఇద్దరు కలిసి ఈ నెల 13న తన స్కూటీపై హైధరాబాద్‌కు బయల్దేరగా గోవర్ధనగిరి దర్గా సమీపంలోకి చేరుకున్న క్రమంలో వెనకాలే వస్తున్న టీఎస్08 యూ8519 అశోక లీ లాండ్ గూడ్స్ వాహనం డ్రైవర్ రాజీవ్ కుమార్ గుప్తా నిర్లక్ష్యం కారణంగా వేగంగా మొదట కారును రాసుకుంటూ వెళ్లి తరువాత పక్కనే ఉన్న స్కూటీని వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో స్కూటీ నడుపుతున్న బిర్రు రవి, వెనకాల కూర్చున్న వినోద్‌కు తీవ్ర గాయాలు కాగా వారిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో వినోద్ మృతిచెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న రవిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుండి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రవి పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని హైధరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వినోద్ తండ్రి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.

## ములుగులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా కేంద్రంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ గ్రంథాలయ జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు చైర్మన్ బి రవిచందర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్‌రావు, డిస్ట్రిక్ట్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ సిద్ధార్థ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పిఏసిఎస్ చైర్మన్ సత్తిరెడ్డి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, టిఓఎస్ఎస్, యూఎల్ఏఎస్ఎస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు విచ్చేసి మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్, జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతి అమ్మవారి చిత్రపటాలకు పూలమాలలు వేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బి రవిచందర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి విచ్చేస్తున్న పాఠకులకు అన్ని సౌకర్యాలు అనగా వారు కోరిన పుస్తకాలు, ఫర్నిచర్, టాయిలెట్ బ్లాక్స్, నూతన భవనం ఏర్పాటు చేయడంతో పాటు బోరు, షెడ్ వేయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రంథాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క, గ్రంథ పాఠకులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

### కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్



**ప్రజాపక్షం/ తొర్రూరు :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట, అమ్మాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్‌లు పరిశీలించారు. వెలికట్టలో మాయిశ్చర్ వచ్చి మిల్లులకు తరలించే ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను, తూకాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. . పూర్తిస్తాయిలో పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.

## సిపిఐ నుంచి జిల్లా కౌన్సిల్ సభ్యుడిని తొలగింపు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జనగాం రాజ్ కుమార్‌ను పార్టీ నుండి తొలగిస్తున్నట్లు సి పి ఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పత్రిక ప్రకటనలో తెలిపారు. పార్టీ నిబంధనలకు క్రమశిక్షణకు వ్యతిరేఖంగా పనిచేస్తు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తు న్నారని తెలిపారు. పార్టీ నాయకత్వం పలు మార్లు తమ పద్దతి మార్చుకోవాలని సూచించిన , పార్టీ నుండి షోకాజ్ నోటీసులు పంపిన ఏలాంటి మార్పు రానందున తన తప్పును ఒప్పుకొకుండ జిల్లా పార్టీకి నిర్లక్షంగా సమాదానం ఇవ్వాడం పట్లు జిల్లా సమితి జనగాం రాజ్‌కుమార్‌ను పార్టీ నుండి తోలగిస్తున్నట్లు ఇక నుండి రాజ్‌కుమార్‌కు సిపిఐ పార్టీ కి ఏలాంటి సంబందం లేదని జిల్లా కార్యదర్శి మంద పవన్ తెలిపారు.

## చదువే ధ్యేయంగా ముందుకు సాగాలి

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:**చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు, ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ని తన ఛాంబర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్‌లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడల్‌పై విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లాలోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్, ములుగు, బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, దిశ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎండి ముబీన్, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ ఘన విజయం



**ప్రజాపక్షం/చేర్యాల:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల శుక్రవారం చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ సీనియర్ నేత, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్యలు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అని మిత్ర పక్షాల ఐక్యతే మా బలం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సిపిఐ పార్టీ మద్దతు ఇచ్చి గెలుపు కోసం కృషి చేసిందని తెలిపారు.ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, ఆరే సాయిలు, కొలిపాక వెంకటయ్య, సిపిఐ మండల నాయకులు, నంగి కనకయ్య, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, ఎగుర్ల ఎల్లయ్య, శ్రీరామ్ మహేష్, ఎండి జహూలామద్దీన్, పాక నవీన్ రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణానిధి డిపాజిట్ మహోత్సవాలు

**ప్రజాపక్షం/కొండపాక:** దుద్దెడ డిసిసిబి శాఖ ఆధ్వర్యంలో స్వర్ణానిధి డిపాజిట్ మహోత్సవాలను స్వర్ణానిధి డిపాజిట్ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ నెల 30 వరకు డిపాజిట్ల సేకరణ చేస్తున్నట్టు బ్యాంకు మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నాడు.స్వర్ణ నిధి పథకంలో 444 రోజులకు 7.75 వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.25 వడ్డీ అందుతుందన్నారు. పథకంలో చేరి అధిక ప్రయోజనం పొందాలని తెలిపారు.అలాగే బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవసాయ, విద్యా, వాణిజ్య, వాహన, గృహ, పాడి పశువులకు రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు అందజేస్తామని తెలిపారు.

## దొంగతనం చేసిన యువకుడికి కారాగార శిక్ష

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** చోరికి పాల్పడిన యువకునికి కఠిన కారాగార శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. గత మే, ఆగస్టు నెలలో మండల పరిధిలోని తిగుల్, పీర్లపల్లి గ్రామాలలో దొంగతనానికి పాల్పడిన ఛతీస్‌గడ్‌కు రాష్ట్రానికి చెందిన సౌన్వాని అనే వ్యక్తిని అరెస్టు చేసి చోరి సొత్తును రికవరి చేసి మెజిస్టేట్ ముందు హాజరు పరచగా అతనికి జూడిషియల్ రిమాండ్ విధించారు. జగదేవ్‌పూర్ ఎస్ఐ సాక్షదారాలు సేకరించి కోర్టులో సమర్పించి చార్జిషీట్ దాఖలు చేయగా పూర్తి విచారణ అనంతరం శుక్రవారం మెజిస్టేట్ స్వాతి నిందుతునికి కఠిన కారాగార శిక్ష విధించారు.

# పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జులైవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం బాగున్నాయని అన్నారు. పిల్లలు బాగా చదువుతున్నారని, పాఠశాల వాతావరణం బాగుందన్నారు. పాఠశాలల్లో పిఈటి లేరని, మిగతా అన్ని సౌకర్యాలు బాగున్నాయని సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్కు తెలియజేశారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ శాతం తక్కువగా ఈ కారణం చేత ఉందని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు పాఠశాలలో 386 మంది విద్యార్థులు చదువుతుండగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తక్కువమంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసులది ముఖ్యపాత్ర

## ఎసిపి ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం / వేలేరు :** ప్రజలకు మెరుగైన సేవలు అందిండంతో పాటు సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడం ద్వారానే నేరాలను నియంత్రించవచ్చునని కాజీపేట డివిజన్ పోలీస్ ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి అన్నారు.శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కాజీపేట డివిజన్ పోలీస్ పరిధిలోని పోలీస్‌లకు నేరనియంత్రణ రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసంధర్భంగా ఎసిపి మాట్లాడుతూ పెండింగ్ కేసులను పరిష్కరించడం,దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడం,ప్రజలకు మెరుగైన సేవలు అందిచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది దీనికోసం పోలీసులు గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ వంటి వ్యూహాలను అనుసరిస్తూ కొత్త టెక్నాలజీలు ,ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడం ద్వారా నేరాలను తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ముఖ్యమైన అంశం ఏమంటే పెండింగ్ కేసుల దర్యాప్తు,ప్రతి కేసులోను నాణ్యమైన దర్యాప్తు జరిపి నేరస్తులకు శిక్ష పడేలా చూడడంపై దృష్టి పెట్టాలి.బాధితులకు న్యాయం అందించాలి.కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్‌లకు సంబందించిన సిఐ లు.ఎస్సై లుపాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి

## అదనపు డిసిపి(సిఎఆర్) శ్రీనివాస్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్,ఎఫ్ఎంఎం, ఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వాకథాన్ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం జిల్లాలో వివిధ మాధ్యమాల ద్వారా బాల్య వివాహ నివారణ, బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ముఖ్యంగా ఆన్లైన్ లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్త చర్యలు చేపడుతున్నట్లు తెలియచేశారు. సైబర్ క్రైమ్ ఏసిపి గిరికుమార్ మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యామ్ సుందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, డెమో అశోక్ రెడ్డి,ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ,డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పి సంతోష్, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శ్రీనివాసులు సునిత చైతన్య సుజాత, విజయ్, రజిత,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంబరాలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో జగదేవ్‌పూర్‌లో పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడంతో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాణ సంచాపేల్చి సంబరాలు నిర్వహించారు అనంతరం స్వీట్లు పంచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, కరుణాకర్, గాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు,పాష, ధయాకర్‌రెడ్డి, రాము, వెంకటేశం, నర్సింలు, మహేందర్‌రెడ్డి,అబ్బు, బిలాల్, అజీస్, ఆంజనేయులు,హన్మంతరెడ్డి,రాజేందర్‌రెడి, కృష్ణ, మునీర్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు రూ.25వేలు వెంటనే అందించాలి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్



**ప్రజాపక్షం/ భీమదేవరపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం తుఫాను బీభత్సంతో నష్టపోయిన భీమదేవరపల్లి మండల రైతాంగానికి ప్రతి ఎకరాకు 25 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ముల్కనూర్ లో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. హనుమకొండ నుండి సిద్దిపేటకు సెటిల్ బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా రాత్రి తొమ్మిది దాటిన తర్వాత హనుమకొండ నుండి సిద్దిపేటకు బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తుఫాను బీభత్సంతో మృతి చెందిన వారికి 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ముల్కనూరులోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాన్ని ఇప్పుడున్న చోటనే అంబేద్కర్ విగ్రహం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ తానే సొంతంగా బాధ్యత తీసుకొని భక్తులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులకు, పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సంఘ సంపత్, మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, సయ్యద్ నవబ్ పాషా, ధర్నా శ్రీనివాస్, మార్పాటి మహేందర్ రెడ్డి, శనిగరపు సదానందం, గుడికందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల కేంద్రానికి చెందిన రైతు బండి ఐలయ్యకు చెందిన పత్తి ఇటీవల ప్రమాదావశాత్తు అంటుకొని దగ్దమైన సంధర్భంగా శుక్రవారం మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ భాధిత రైతు కుంటుంబాన్ని పరామర్శించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పత్తి దగ్దమై సుమారు 30 లక్షల వరకు నష్టం వాటిల్లిందని తక్షనమే సంబంధిత అధికారులు నష్టాన్ని అంచనవేసి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,తురుపతి,శ్రీనివాస్ గుప్తా,శేఖర్ బాబు,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన నెదర్లాండ్ దేశస్తులు



**ప్రజాపక్షం/వెంకటపూర్ :** వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయంను నెదర్లాండ్ దేశానికీ చెందిన జోహన్, హాలేన్ దంపతులు సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు ఈ సందర్బంగా వారు మాట్లడుతూ గ్రేట్ అర్కిటెక్చర్, బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని కోనియాడారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, దశరత్, బద్రు తదితరులు ఉన్నారు.

# గంజాయితో పట్టుబడిన నలుగురు యువకులు అరెస్ట్

**ప్రజాపక్షం/ భీమదేవరపల్లి:** వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో వంగర గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై దివ్య గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా, నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా, వారిని పట్టుకొని తనికి చేయగా వారి వద్ద 750 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైందని సీఐ పులి రమేష్ తెలిపారు. ఈ క్రమంలో వారిని విచారించగా, వారు అట్టి గంజాయిని భద్రాచలం వద్ద గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపినారని సీఐ పులి రమేష్ చెప్పారు. వారిలో ఇల్లందుల నిఖిల్, జూపాక గ్రామం కలిపాక శ్రీనివాస్, హుజూరాబాద్ పచిమట్ల సాయినాథ్,హుజురాబాద్ బండ అజయ్, పెద్ద పాపయ్య పల్లి గ్రామం వీరు అందరూ హుజురాబాద్ మండలానికి చెందినవారున్నారని,వెంటనే పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి, అట్టి 750 గ్రాముల ఎండు గంజాయి, (4) సెల్ ఫోన్లు, (2) బైక్ లను సీజ్ చేసి వారిపై వంగర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పర్చామన్నారు.

# అప్రెంటిస్ జాబ్ మేళాను ప్రారంభించిన ఆర్‌డిడి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ ప్రాంతానికి చెందిన పైడిపెల్లి ప్రాంతంలోని విజ్ఞాన్ ప్రైవేటు ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ మేడబోయిన కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అప్రెంటిస్ జాబ్ మేళాను ఆర్‌డిడి (ఏ.పి.పి) వరంగల్ బి.సితారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.టి.ఐ.లో ప్రాముఖ్యత కలిగిన వేరు వేర్వేరు కంపెనీలు తొసిభా, టాటా స్రేయి, గోపి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీలు ప్రతినిధి లో బాధ్యతతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, కుటుంబ సభ్యులకు,నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్నిఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఐ.టి.ఐ.ప్రిన్సిపాల్ యం.కొమురయ్య మాట్లాడుతూ ఈ కంపెనీలు కల్పిపిస్తూన్న అవకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం చేసే పని మీద దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. ఎవరైనా సరే తమ సమయాన్ని ఎక్కువ ఉపయోగపడే విషయాలకు సంబంధించిన వివరాలు ఇలాంటి తొసిబా, టాటా స్రేయి, గోపి ఎలక్ట్రికల్ కంపెనీలు కల్పించిన అప్రెంటిస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

# ట్రాక్టర్ ఢీ కొని విద్యార్థిని మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** బాలల దినోత్సవం రోజునే దేవరుప్పుల మండలంలో విషాదం నెలకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంబోజి గూడెం గ్రామానికి చెందిన నక్కిరెడ్డి కృష్ణారెడ్డి కూతురు పూజ (15) తన ఇంటి నుండి చిన్నమడూర్ ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ముస్తాబై సైకిల్‌పై వెళ్తున్న మార్గమధ్యలో గ్రామశివారులో ఇసుక ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

ప్రజాపక్షం/ఖిలావరంగల్:జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తాలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారానికి వందలాది ముఖ్య నాయకులు వెళ్ళి ప్రచారం చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు పెద్దయెత్తున వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. . ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/భీమదేవరపల్లి:జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం ప్రజల్లో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి రెఫరెండంగా ఈ ఎన్నిక చూడాలని ప్రచారం చేశాయని జూబ్లీహిల్స్ గెలిచి ప్రజల్లో, హైదరాబాదులో అభివృద్ధిని చూసి ఓటేశారని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశోక్ ముఖర్జీ, కొత్తకొండ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, డబ్బా శంకర్, పెద్ద బోయిన హరికృష్ణ, దస్తరి కిషోర్, గుడికందుల రాజు, మాడుగుల సంపత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ప్రజాపక్షం/ఆత్మకూరు : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిస్నీల్యాండ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని దాదాపు 850 మంది విద్యార్థిని, విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా 120 మంది పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవం దిగ్విజయంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వృత్తిలో ఉన్నటువంటి సాధక బాధలను స్వయంగా తెలుసుకొని ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రుల పట్ల ఏ విధంగా ఉండాలో తెలుసుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్యం మల్లయ్య, సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం,బాలుగు శోభారాణి, డి.రాకేష్ భాను, డి.దినేష్ చందర్ లు మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి వెన్నెముక లాంటి వారని, రేపటి భావి భారత పౌరులని అందరూ సన్మార్గంలో నడిచి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలని సూచించారు. అలాగే విద్యార్థులను గైడ్ చేసిన టీచర్లను, టీచర్స్ గా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.

## సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట పత్తి రైతుల ధర్నా



ప్రజాపక్షం/ వరంగల్ : పత్తి రైతుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భూక్యా చందు నాయక్, కో కన్వీనర్ మూడు శోభన్‌లు అన్నారు. తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో సీసీఐ వరంగల్ రీజినల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సీసీఐ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేనందున వరంగల్ నగరంలోని సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ధర్నా జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, తేమతో నిమిత్తం లేకుండా సీసీఐ ద్వారా రైతుల పత్తి పంటను కొనుగోలు చేయాలని, రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, రాష్ట్ర కో కన్వీనర్ పి.కృష్ణారెడ్డి, చెల్పూరి రాము, రజనీకాంత్, రాష్ట్ర నాయకులు బొబ్బ వెంకటరెడ్డి, నల్లపు సుధాకర్, మార్తినేని పాపారావు, చల్ల నరసింహారెడ్డి, కోరబోయిన కుమారస్వామి, రామావత్ మీట్యా నాయక్, గారంపల్లి సంతోష్, ప్రతాపనేని వెంకట రెడ్డి, రమేష్ , కాసాని సిద్దులు, కొత్త వెంకటరెడ్డి, మద్దోని రామచోక్యం, గోనే బుచ్చిరెడ్డి, తిప్పరబోయిన శ్రీకాంత్, భురానుద్దీన్, రాజయ్య, వాసుదేవ్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## వార్తకు రంగు, రుచి కాదు.. వాస్తవికత ఉండాలి



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో, వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 14వ తేదీ ఉదయం నిర్వహించిన "జనధర్ముడు ఎం.ఎస్. ఆచార్య 7వ స్మారక ఉపన్యాసం"లో న్యూ ఢిల్లీ ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. "షిఫ్టింగ్ స్టాండర్డ్స్ ఇన్ జర్నలిజం అండ్ లిటరేచర్" అనే అంశంపై మాట్లాడుతూ "వార్తకు రంగు, రుచి, వాసన కాదు, వాస్తవికత ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుకు జర్నలిజం ప్రధాన ఆసక్తిగా ఉండాలనీ, సమాజంపై అవగాహనతో పాటు భాషపై పట్టు తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. తెలుగు జర్నలిజంలో ఎం.ఎస్. ఆచార్యగారి సేవలు మరువలేనివని కొనియాడారు. సమాజ స్పందనతో రాసే రచనే సాహిత్యమని, అనేక మంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత జనధర్మ, వరంగల్ వాణి పత్రికలకు దక్కుతుందని అన్నారు. భారతీయ ఇతిహాసాలు కేవలం మత గ్రంథాలు మాత్రమే కాక, మన సంస్కృతిలో కలిసిపోయిన విలువలని గుర్తుచేశారు. స్వాతంత్రోద్యమం, నిజాం వ్యతిరేక పోరాటంలో కాకతీయ యూనివర్సిటీ, కేఎంసి., ఆర్ఈసి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ల సాధన లో ఆచార్య పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ప్రధాన వక్త ఎ. కృష్ణారావును సభకు పరిచయం చేశారు. విశ్రాంత ఇంగ్లీషు విభాగ ఆచార్య ఎం. రాజగోపాల చారి ఎం.ఎస్. ఆచార్య ఎండోమెంట్ ట్రస్ట్ వివరాలు తెలియజేశారు. పూర్వ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆచార్య ఎం. శ్రీధరాచార్యులు ఎం.ఎస్. ఆచార్య ఫౌండేషన్ కార్యకలాపాలను వివరించారు. కార్యక్రమానికి బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. ప్రారంభంలో ఎం.ఎస్. ఆచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజు సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావును శాలువాతో సత్కరించారు.

## అంతరాలు లేని సమాజానికి మార్క్సిజమే మార్గం



ప్రజాపక్షం/ వరంగల్ : బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడి విధానాలకు మార్క్సిజమే ఏకైక ప్రత్యామ్నాయమని, వర్గ సామాజిక ఐక్య ఉద్యమాలతో ప్రజల్లో ఐక్యతను సాధించి అంతరాలు లేని సమాజాన్ని సాధించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవం వార్షికోత్సవాల సందర్భంగా గీసుకొండ మండలంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కనకం సంధ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని, సమసమాజ స్థాపనకు, దోపిడీ లేని సమాజానికి పునాది వేసిందని, ఈ క్రమంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజం మాత్రమేనని నిరూపించిన లెనిన్ నాయకత్వం ఎంతో చారిత్రాత్మకమని, అదే బాటలో చైనా క్యూబా వియత్నం లాంటి దేశాలు ముందుకు సాగుతున్నాయని వాటిని ఆదర్శంగా తీసుకుని దేశంలో మతోన్మాద దోపిడి పాలకులకు వ్యతిరేకంగా పెట్టుబడి దారి కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ వర్గ సామాజిక పోరాటాలను మిళితం చేసి ప్రజలను ఐక్యపరుస్తూ కార్యకర్తలు పార్టీని విస్తరింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు గోనే కుమారస్వామి, డివిజన్ కార్యదర్శి మంద రవి, జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి, డివిజన్ నాయకులు గూడ సురేష్, సోమిడి రవి, బండి బుచ్చయ్య, ఐక్క అశోక్, కరుణాకర్, పులిచేరు సుధాకర్, పెండ్యాల మల్లయ్య, గోపాల్, రంజిత్, ఖలీల్, నర్సన్న, యమున, లలిత, కళ్యాణి, సౌందర్య, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల వారోత్సవాలు ప్రారంభం

ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :వరంగల్ జిల్లా ఆటోనగర్ లోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో శుక్రవారం బాలల వారోత్సవాలను జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శి సాయి కుమార్ ఘనంగా ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం బాలల హక్కుల పై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో జువైనల్ బోర్డు సభ్యులు, మేరుగు సుభాష్, కె గోపిక రాణి, హోమ్ సూపరింటెంట్, రమణ మూర్తి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాపక్షం/ వరంగల్ : వరి ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరే వరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందన్నారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424 ఫోన్ నంబర్ 9154252936 ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని కమలాపురంలో శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అభిబ్, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ వర్కింగ్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, ప్రధాన కార్యదర్శి గద్ద జ్యోతి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం అధ్యక్షులు ముత్తినేని వీరయ్య, ప్రధాన కార్యదర్శి కోరే మల్లేష్, కార్యదర్శి కంచ రవి, కోశాధికారి లోడె పెద్దరాజు, పూజారి సారంగం గౌడ్, తదితరులుపాల్గొన్నారు..

## హ్యుందాయ్ షోరూమ్‌లో కొత్త కారు విడుదల

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులోని హేమ హ్యుందాయ్ కారు షోరూమ్ లో ఉమ్మడి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హేమ హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ యుగేందర్ చేతుల మీదుగా న్యూ వెన్యూ కారును మార్కెట్ లోకి విడుదల చేశారు. షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ యుగేందర్ మాట్లాడుతూ ఈ కారు పెట్రోల్, డీజిల్ వేరియంట్ లలో లభ్యం అవుతుందని తెలిపారు. దీని ప్రారంభ ధర ఎక్స్ షోరూమ్ రూ. 7,89,900 ఉందన్నారు. ఈ కారు న్యూ డిజైన్ ఎక్స్ టీరియర్, ఇంటీరియర్, అలాగే ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, 360 డిగ్రీల కెమెరా, లెవల్ మైనస్ టూ అడాస్, 12.3 ఇంచుల టచ్ స్క్రీన్, సన్ రూఫ్, అల్లాయి వీల్స్, 60 ప్లస్ స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్ లను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు శ్రీధర్, పృథ్వి, ఆదిత్య, మేనేజర్ మహేష్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16న కార్తీక మాస వనభోజనోత్సవ కార్యక్రమం

ప్రజాపక్షం/ఖిలావరంగల్: ఈ నెల 16న ఉదయం 9 గంటల నుండి కార్తీక మాస వనభోజనోత్సవ కార్యక్రమం చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఖిలా వరంగల్ గ్రౌండ్ నుండు జరుపనున్నట్లు వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా జరుపుకుంటున్న కార్తీక మాస వనభోజనోత్సవం సందర్భంగా మొదటగా గణపతి పూజా, శివ పూజ, మార్కండేయుని పఠనం ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమం ముగించుకొని పలు సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిధులతో ప్రసంగాలు అతిధుల సన్మాన కార్యక్రమాలు ఉంటాయని, కావున పద్మశాలి కుల బాంధవులు డాక్టర్లు, ప్రొఫెసర్లు, లాయర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వ్యాపారస్తులు, చేనేత కార్మికులు, చేనేత సంఘాలు, కుల బాంధవులు, వేలాది సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, పట్టణ అధ్యక్షులు డిఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, సంఘ నాయకులు వంగరి సూర్యనారాయణ, నందాల చందర్ బాబు, బైరీ శ్యామ్, మార్గం ఎల్లయ్య, బాసాని శ్రీనివాస్, కూచన క్రాంతి కుమార్, ఆడెపు వెంకటేష్, మనోహర్, సంగీత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కిషోర్ రెడ్డి సంబరాలు

**ప్రజాపక్షం/దుండిగల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండి మైసమ్మ చౌరస్తాలో దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు మద్దికుంట నవీన్ రెడ్డి అధ్యక్షతన, కాంగ్రెస్ నాయకుడు బొంగునురి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ప్రజా పాలనకు, సంక్షేమనికి కట్టుబడి ఉన్నారని ఋజువు చేసినందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్యంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందనీ అన్నారు.మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఏ.ఆర్ సాదుయాదవ్, మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్, కాజా బాయ్, మల్లేష్ యాదవ్, ప్రేమ్ కుమార్, రచ్చ నాయక్, ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోను కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు



**ప్రజాపక్షం/దుండిగల్:**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. రాములు ఆధ్వర్యంలో దుండిగల్ గండి మైసమ్మ మండలం ఎమ్మార్వో రాజేశ్వర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఇందాక ఎల్లయ్య ఉపాధ్యక్షుడు ఆంధ్ర రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద శ్రీనివాస్, దుండిగ ల్ మండల అధ్యక్షుడుకావలి మల్లేష్, ప్రచార కార్యదర్శి కట్ట దాసు, దుండిగల్ అధ్యక్షులు బిక్షపతి, డి పోచంపల్లి బీసీ విభాగం బోయిని కృష్ణ యాదవ్, రవీందర్ గౌడ్పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: ఎస్ఐ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే వారి జీవితాలకు భరోసా ఉంటుందని ఎస్ఐ శంకర్ తెలిపారు. అల్లాదుర్గం జాతీయ రహదారిపై రోడ్డు సేఫ్టీ అధికారులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్లో ప్రయాణించే రాదని సూచించారు. రోడ్డుపై ప్రయాణిం చేట ప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు నియమ ఇబ్బందులు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. ఎఎస్ఐ గాలయ్య తదితరులున్నారు.

## విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. విద్యార్థులు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించడంలో ఏలాంటి రాజీపడొద్దన్నారు. శుక్రవారం రాత్రి నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ ప్రావీణ్య సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. బాలికల విద్యా ప్రమాణాలు ,భద్రతా,నివాస, సౌకర్యాలు ప్రత్యేకంగా తెలుసుకునేందుకు ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని బోధనా విదానాన్ని పరిశీలించి కలెక్టర్ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ అదనపు భోదన కల్పించాలి వంటశాల, మధ్యాహ్న భోజనం, నాణ్యత , మెనూ అమలు ,ఆహార పదార్థాల నిల్వ ,త్రాగునీటి వసతి ,విద్యుత్, మూత్రాశాలలు హాస్టల్, పరిసరాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం శుభ్రమైన పోషకాహారంతో కూడిన ఆహారం సమయానుసారంగా అందించాలని శుద్ధమైన త్రాగునీరు ,పరిశుభ్ర వసతులు ఉండేలా చూడాలని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు అవసరమైన వైద్య సేవలు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వసతి గృహ అదికారులను ఆదేశించారు. హాస్టల్ రిజిస్టర్లు, హాజరు రోజువారీ నిర్వహణపై కలెక్టర్ ఆరా తీసి పర్యవేక్షణ మరింత బలపడాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోదన తరగతుల పట్ల ఆసక్తి పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆమె అదికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వసతి గృహ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కాశీపూర్ కెజిబివి పాఠశాలలో బాలల దినోత్సవం

**ప్రజాపక్షం /కంది :**కంది మండలం కాశీపూర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ,జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్రర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ కాశీపూర్ లో బాలల దినోత్సవం నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాదికార సంస్థ (డిఎల్ఎస్ఏ) సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ యాక్ట్ ,పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. చైల్డ్ లేబర్ గురించి సోషల్ మీడియా సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్ గురించి విద్యార్థులు తమ కేరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని విద్యపై దృష్టి పెట్టి క్రమ శిక్షణతో కష్టపడి విజయాన్ని సాదించాలని ప్రేరిపించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి బాలిక తనలోని శక్తిని గుర్తించి దైర్యంగా ముందుకు సాగలన్నారు. హెల్ప్ లైన నంబర్స్ గురించి బాల్య వివాహాల గురించి ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భవిష్యతులో సమగ్ర అభివృద్ధి సాదించాలన్నారు. విద్యకు ఒక అమ్మాయి నీ మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని ,ఒక సమాజాన్ని వెలిగించే శక్తి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కంది మెడికల్ ఆఫీసర్ సాయి శంకర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మీరా బాయి, డిసిపియు రత్నం, జిల్లా మహిళా సాదికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ యాదగిరి , జెండర్ స్పెషలిస్ట్ విశాల ఏయస్‌యమ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 17న జహీరాబాద్ మీదుగా సిపిఐ ఉత్సవాల జాత



**ప్రజాపక్షం /మునిపల్లి:** సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బికెఎమ్‌యు మండల కార్యదర్శి ఎమ్ గంగమ్మ కర పత్రాన్ని విడుదల చేశారు. నవంబర్ 17న సోమవారం జహీరాబాద్ మీదుగా సిపిఐ శతాబ్ది ఉత్సవాల జాత బుదేర చౌరస్తా వస్తుందని, ఈ జాతాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బికెఎంయు మండల కార్యదర్శి గంగమ్మ జతకు సంబందిచిన కర పత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ భారత గడ్డపై సీపీఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నేటికి ప్రజల్లో సజీవంగా ఉందన్నారు. డిసెంబర్ 26 1925 లో అప్పటి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లోని కాన్పూర్ లో పార్టీ పురుడు పోసుకుందన్నారు. భగత్ సింగ్ నాయకత్వంలో బ్రిటీష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని డిమాండ్ చేసిందన్నారు. సిపిఐ పార్టీ దేశ స్వాతంత్ర అనంతరం ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసమై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో రాజీ లేని పోరాటాం చేసిందన్నారు. అనేక మంది అర్హులైన నిరుపేదలకు సాగు భూములు ఇళ్ల స్థలాల ఇప్పించిందని తెలిపారు.సిపిఐ పార్టీ అలాంటి మహోత్సర చరిత్ర కలిగిన సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా శతాబ్ది ఉత్సవాల జాతర మన ప్రాంతానికి వస్తుందని , మనమందరం పెద్ద ఎత్తున పెద్ద హాజరై జాతను కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ వెంకట్, బిపాషా ,సాదిక్ అలి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గూడూరు;**తెలంగాణ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగోవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో డాక్టర్ రాజ్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈసందర్బంగా ఆమన మాట్లాడుతూ ఈనెల నవంబర్ 18వ తేదీన సంగారెడ్డి జిల్లాలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గూడూరు మండలంలోని మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ ఉద్యోగులు అందరు పాల్గోనాలని అన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ మెడికల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కోల్లకొండ రవీందర్ ఆరోగ్యశ్రీ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడు రసాల శ్రీనువాస్ హెల్త్ ఇన్స్పెక్టర్ మేరెమ్మ నర్సింగ్ ఆఫీ0సర్స్ కల్పన కళ్యాణి ఫార్మసిస్ట్ శ్రీనువాస్ ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి ఎక్స్‌రే టెక్నీషియన్ జ్యోతి ఇసిజి టెక్నీషియన్ రాజశేఖర్ షేషంట్ కేర్ లోకేష్ శైలజ శోభ మల్లమ్మ రంగమ్మ సాంబయ్య తదితరులు పాల్గోన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పలువురి కాంగ్రెస్ నాయకుల హర్షం



**ప్రజాపక్షం /హత్నూర :**హైదరాబాద్ జుబ్లీహిల్స్ ఉప పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ఆధ్వర్యంలోసంబరాలుజరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసి ల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్త శుద్దికి ప్ర జలు స్పందించి ఆదరించి బిసి వాదాన్ని బల పర్చా లన్నారు.సోషల్ మీడియాలో చేసినఅసత్య ప్రచారాలు ప్రజలను మభ్యపెట్టలే కపోయన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తోని యోజకవర్గ అభివృద్ధిని కాంక్షించి ఓటు వేశారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కృష్ణ, దౌల్తాబాద్, మాజీ సర్పంచ్ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అజీజ్, హత్నూర మండల మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు ,దౌల్తాబాద్ మాజీ ఉప సర్పంచ్ రియాజ్, పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**ప్రజాపక్షం/సంగారెడ్డి:**జిల్లా గ్రంథాలయ సంస్థ సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ అద్యక్షులు, కార్యదర్శి ఆద్వర్యంలో బాలల దినోత్సవం సందర్బంగా పండిత్ జవహార్ లాల్ నెహ్రూ ,డాయస్ ఆర్ రంగనాథన్ ,సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా అధ్యక్షుడుమాట్టాడుతూ గ్రంథాలయంలో గ్రంథాలయాలను మంచి స్థితిలో వినియోగించుకోవాలని ,ఇక్కడ చదువుకున్న వారు వివిధ విభాగాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించారని ఇంకా ఏమైనా సహాయ సహకారాలు కావాల్సిన అదికారులు దృష్టికి తెచ్చినచో మరింత సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రచయిత రాజశేఖర్ రెడ్డి రచించిన పర్సనాలిటీ డెవలప్మెంట్ పుస్తకము గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. గ్రంథాలయసిబ్బందిపాల్గొన్నారు.

## ప్రత్తి రైతులు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

**ప్రజాపక్షం/రేగోడ్:**మండలం కేంద్రంలోని అర్ ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రాంప్రసాద్ కాపాస్ కిసాన్ అప్ పై అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతులు సిసికి మాత్రం పత్తిని అమ్మాలని దళారులకు అమ్మి మోసపో వద్దని సూచించారు దిగుబడి పై అవగాహన కల్పించారు ప్రతి రైతు స్లాట్ బుకింగ్ తప్పని సరిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా సహకరించండి: ఎస్ఐ

**ప్రజాపక్షం/గూడూరు;**ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో జాతీయ రహదారి రోడ్డు ఇరుపక్కల రైతులు తమ వరి ధాన్యాన్ని ఎండబెట్టె క్రమంలో రాత్రి సమయల్లో నల్ల తార్పాన్ కవర్లు వేయడం వల్ల వాహనదారులకు కనిపించకుండా పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ విషయాత్తన్ని రైతులు గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గూడూరు ఎస్సై గిరిధర్‌రెడ్డిపలుసూచనలుచేశారు.రైతులు సహకరించాలని కో రారు.

# నాచగిరి క్షేత్రంలో ఉప్పొంగిన ఆధ్యాత్మికత

ప్రజాపక్షం/గజ్వేల్:తెలంగాణ జిల్లాల్లో సు ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో ప్రతి నిత్యం నిర్వహిస్తున్న కార్తీకదీప సంబురాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, సిబ్బంది గోపాల కృష్ణ శర్మ, సుధాకర్, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

ప్రజాపక్షం/శివ్వంపేట: జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందిబి మోగించడంపై మండల కేంద్రమైన శివ్వంపేటలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. శివ్వంపేటలోని ప్రధాన రహదారిపై పటాకులు కాల్చి కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంతూరి రమేశ్‌గౌడ్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ దావూద్, వజ్ర శ్రీనివాస్, బిజిలిపురం సత్తయ్య, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, ఇసుగారి అరుణ్, సోను, హరి, పాల్గొన్నారు.

గూడూరు;జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న అధ్వర్యంలో టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది శాంపిలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాదాసు రమేష్ బుడిగె సతీష్ బొల్లికొండ మధు బీరం శ్రీపాల్‌రెడ్డి రాసూల్ చిరబోయిన కుమార్‌స్వామి వెంకన్న పేరాల సురేందర్‌పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



ప్రజాపక్షం/శివ్వంపేట: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల విద్యాధికారి బుచ్యానాయక్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని రత్నాపూర్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన తల్లి దండ్రుల సమావేశంలో జిల్లా కమ్యూనిటి మొబైలైజింగ్ ఆఫీసర్ కటకం రాజుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులతో పాటు పాఠశాల, ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. పిల్లలను బాధ్యతతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అరికెల వెంకటేశం, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు కండెగొరి ఆంజనేయులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/పటాన్‌చెరు:స్థానిక డాక్టర్ ఏపిజె అబ్దుల్ క లాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరులో గ్రంథాల య వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలు 14 112025 నుండి 2011205 వరకు జరుగుతాయని ,ఈవారోత్సవాల్లో గ్రంథాలయాలకు సంబందించిన అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల కు , యువకులకు , గ్రంథాలయాల యొక్క ప్రాదాన్యత ను వివరించడమే ఈవారోత్సవాలు యొక్క ముఖ్యోద్దేశము ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూర శ్రీనివాస్ విద్యార్థుల కు సూచించారు. ఈ వారోత్సవాలను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళాశాలలో ఉన్నటువంటి గ్రంథాలయంలో ప్రతి ఒక్క పుస్తకము విద్యార్థి యొక్క భ విష్యతుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి పుస్తక ప ఠన నిత్యజీవితంలో అలవాటుగా చేర్చుకోవాలని , దినవలన విద్యార్థికి మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞాన అభివృ ద్ధి జరుగుతుందని సమయయం కేటాయించి శక్తి పెరుగుతుందన్నారు. భవిష్యతుకు కావలసిన అనేక రకాలైన ఉ ద్యోగ అన్వేషణలో కావలసిని విజ్ఞానాన్ని విషయాలను ఈ పుస్తకాలు ద్వారా అందించబడుతుందని అదే విధం గా రోజు వారి వార్తప్రతికలను, దినపత్రికలను ,తెలుగు, ఇంగ్లీషు,హింది మాద్యమంలో రోజు చదవడం అలవాటు చేసుకోవాలని దీని ద్వారా పఠనా శక్తిని పెంచుకోవడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయని ,భాష ప్రావీణ్యత , కూడా పెరుగుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో గ్రంథాలయ అదికారి డాక్టర్ జక్కుల విమల సమన్వయ కర్తగా వ్యవహరించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సోముల యోగిబాబు, డాక్టర్ పూనమ్, కుమారి డాక్టర్ ఏ వెంకటేశం, డాక్టర్ జి. మల్లిక, డాక్టర్ సుజాత, డాక్టర్, షరీఫ్,డాక్టర్ కరుణకుమారి, డాక్టర్ శివ దీప్తి ఇతర అధ్యాపకులు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టిన జనం

ప్రజాపక్షం/గజ్వేల్:సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు నిదర్శనంగా జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం నిలుస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రులు కులం, మతం పేరిట రాజకీయాలు చేసినా బిజెపికి తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా గత ఎంపీ ఎన్నికల్లో సుమారు 70 వేల ఓట్లు సాధించిన బిజెపి ప్రస్తుతం డిపాజిట్ కోల్పోయిందని ఎద్దేవా చేశారు. బిజెపి ఓట్లన్నీటిని బిఆర్ఎస్ పార్టీకి డైవర్ట్ చేయగా, ఆ కుట్రలను జూబ్లీహిల్స్ ప్రజలు గుర్తించి తగిన శాస్తి చేసినట్లు విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ గెలుపు బహుమతి కాగా, రోజురోజుకు బిఆర్ఎస్ క్షీణిస్తోందని అన్నారు. కేవలం డబ్బులు నమ్ముకుని గత పది ఏళ్లపాటు రాజకీయాలు చేసిన బిఆర్ఎస్ పార్టీకి రేవంత్ రెడ్డి చుక్కలు చూపిస్తుండగా, తాను చేసిన పాపాలతో వణికిపోతున్న కెసిఆర్ బయటకు రాని దుస్థితి నెలకొందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని, తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో చేపట్టిన పథకాల సద్వినియోగంతో నవీన్ యాదవ్ గెలుపు సాధ్యపడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నేతలు జహీర్, శివారెడ్డి, అస్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నరేష్, పాల్గొన్నారు.

# క్రమబద్ధమైన దినచర్యతో డయాబెటిస్ నియంత్రించవచ్చు



ప్రజాపక్షం/గజ్వేల్:ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా భారతీయ వైద్య సంఘం గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దాచారం గ్రామంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ పద్మజ్యోతి మాట్లాడుతూ, మధుమేహం రెండు రకాలు ఉంటాయని స్పష్టం చేశారు. పెద్దవారికి వచ్చేదాన్ని టైప్ రెండు డయాబెటిస్ అని, చిన్న పిల్లల్లో వచ్చేదాన్ని జువైనెల్ లేదా టైప్ ఒకటి డయాబెటిస్ అంటారని తెలిపారు. డయాబెటిస్ నియంత్రణలో ఉంచుకోవాలని, లేని పక్షంలో శరీరంలో అనేక దుష్పరిణామాలు సంభవించి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఐఎంఏ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నరేశ్ బాబు మాట్లాడుతూ క్రమబద్ధమైన దినచర్య, ఆరోగ్య కరమైన ఆహార నియమాలు పాటించడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచు కోవచ్చని తెలిపారు. కోకోకోలా, థమ్సప్ లాంటి శీతల పానీయాలు, బేకరి మరియు జంక్ లాంటి ఆహార పదార్థాలు భుజించవద్దని అన్నారు. అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ కోశాధికారి డాక్టర్ పెంటాచారి మాట్లాడుతూ నియమ బద్ధంగా రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఔషధాలు సక్రమంగా వాడాలని, ప్రతి దినము వ్యాయామం, యోగా, ప్రాణాయామం చేయడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో 148 మందికి వైద్య పరీక్షలు, 94 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో 26 మందికి కొత్తగా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. రోగులకు ఉచితంగా ఔషధాలు అందజేయగా, ఈ కార్యక్రమంలో ఐఎంఏ గజ్వేల్ శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ శైలజ, కార్యదర్శి డాక్టర్ మంజుల, కోశాధికారి డాక్టర్ స్రవంతి, డాక్టర్ లింగం, డాక్టర్ మహిపాల్, డాక్టర్ సురేశ్, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అశ్విన్, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడావో

ప్రజాపక్షం/నిజాంపేట్ :బేటి బచావో బేటి పడావో ఆడపిల్లలని రక్షిద్దాం ఆడపిల్లలని చదివిద్దాం అని మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బాల్య వివాహాల నిర్మూలన పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అంగన్వాడి టీచర్లకు ఆశా వర్కర్లకు మహిళా సంఘాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేయాలని పురుషులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలన్నారు. ఈనాడు సమాజంలో బ్రూణ హత్యలు లైంగిక హింస అక్రమ రవాణా లింగ వివక్షత అక్రమ దత్తత బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదన్నారు. గర్భధారణకు ముందు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పిసిపిఎన్‌డిటి యాక్టివ్ 1994 లింగ నిర్ధారణ ద్వారా బ్రూణ హత్యలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. లింగ నిర్ధారణకు సహకరించే వారు శిక్షార్హులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి సోమలింగారెడ్డి, ఎస్సై రాజేష్, మండల విద్యాధికారి యాదగిరి, సిడిపిఓ స్వరూప, ఎంపిఓ నరసింహారెడ్డి, ఏపిఎం అశోక్, ఎన్జీవోస్ కోఆర్డినేటర్ రాజు, సంజీవ్, ఐసిడిఎస్ అధికారి లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లీనాథ సూరి విశ్వవిద్యాలయ సాధన కోసం కృషి చేస్తా

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ప్రజాపక్షం/కొల్చారం:కొల్చారం మండల కేంద్రంగా మల్లీనాథ సూరి విశ్వవిద్యాలయ సాధన కోసం తన వంతు కృషి చేస్తానని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ పర్యటనలో భాగంగా కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద ఆగి కార్యకర్తలను కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, మల్లీనాథ సూరి భాష్యం చేయకపోయి ఉంటే కాళిదాసు గొప్ప కవి అయ్యేవాడు కాదని అన్నారు. బీజాక్షరాలను సంస్కృతంలో అనువదించి భాష్యం చెప్పిన మహానుభావుడు మల్లీనాథ సూరి అని అన్నారు. మల్లీనాథ సూరి పేరు మీద మండల కేంద్రమైన కొల్చారంలో ఎప్పుడో జరగవలసిన వేద పాఠశాల అనివార్య కారణాలవల్ల నిలిచిపోయిందని వెల్లడించారు. మల్లీనాథ సూరి జన్మించిన గడ్డపై తప్పనిసరిగా సంస్కృత విశ్వవిద్యాలయం సాధన కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విశ్వవిద్యాలయ ఏర్పాటు కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యదవ్ విజయం హర్షదాయకం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజు

ప్రజాపక్షం /సదాశివపేట : నవీన్ యాదవ్ గెలుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ జుబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఈ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై భారీ మెజారిటీతో గెలు పొందిన సందర్భంగా వారికి సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరి తరపున హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ విజయమన్నారు. ఇట్టి ఉప ఎన్నికలో కృషి చేసినటువంటి నాయకులకు ,కార్యకర్తలకు ,సామాన్య ప్రజానీకానికి ఓటరు మహాశయులందరికి వారి తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మన అధినేత ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని ఘన విజయాలను సునాయసంగా సాదించవచ్చని ఇట్టి విజయ సందర్భంగా తెలియపరిచారు. ఇట్టి సమావేశంలో తాలెల్మ, రాము, ఆనంద్, రాగం అనిల్, పిట్టల , రమేష్, తిర్మల్,మల్లేష్, హన్మంతు , అఖిల్, సోమ శంకర్, బండి రాజు , బంటు రవి, రాములు ,విష్ణు ,నర్సింలు ,షకీల్ అంజిగౌడ్, పీఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో రెండవ రోజు కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం. డాక్టర్ మీనాక్షి మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అందుకే ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిపి షుగర్ అస్తమాలాంటి రోగాల బారిన పడిన వారికి పరీక్షలు చేసి ఉచిత మందులను స్థానికులను ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన వస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

# దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి రిమాండ్

ప్రజాపక్షం/నిజాంపేట్ :నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ రైతు వేదికలో జరిగిన దొంగతనం విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ, విచారణ అనంతరం ఈ రోజు అట్టి దొంగతనానికి పాల్పడిన కల్వకుంట గ్రామానికి చెందిన కరెళ్ల సంజీవ్ తండ్రి బాబు అను వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని నిజాంపేట యస్.ఐ రాజేష్ తెలిపినారు.

# యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం:మెదక్ ఎంపి

**ప్రజాపక్షం/మెదక్ :**నేటి యువత సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు సాగి జాతి నిర్మాణములో భాగస్వాములు కావాలని, జాతీయ సమైక్యతతో పాటు అంతర్జాతీయ సమైక్యత భాగంలో భారతీయ యువత ముందు ఉండాలని,యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం సాధ్యమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ లో జిల్లా యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను నిర్వహించారు. భారత్ మాతాకి జై అంటూ మెదక్ పట్టణ పుర వీధులు మార్మోగాయి.ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై రాందాస్ చౌరస్తాలో ముగిసింది. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా విద్యార్థులతో దేశములో జాతీయ సమైక్యతను పెంపొందించడంలో తాము భాగస్వాములము అవుతామని ఏకతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. సందర్భంగా




ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రము తర్వాత 565 సంస్థానాలను భారత సమైక్యలో విలీనం చేసిన సమైక్యతవాది, మానవతావాది అని తెలిపారు. పటేల్ భారత దేశ ఉక్కుమనిషిగా భావించబడి, అనేక పదవులను అధిష్టించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత సమాఖ్యలో విలీనం చేసిన ఘనత అతనిదన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లా యువజన క్రీడలు నిర్వహణ అధికార రంజిత్ రెడ్డి, డిఐఎస్ఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,నాయకులు నందారెడ్డి,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా పార్కులో 19న మహాధర్న

### కామ్రేడ్ కంచ వెంకన్న

**ప్రజాపక్షం/గూడూరు;** ఈ నెల 19 వ తేదీన హైదారాబాదులో జరిగే మహా ధర్నాను విజమవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎం సి పి ఐ యు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న పిలుపు నిచ్చారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండజిల్లాకు చెందిన యాజీ ఎంపీ ఆమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి యన్ రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన ప్రదర్శన ఏర్పాట్లు, రోడ్డు ఊడ్చే యంత్రాను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:**జిల్లా అడిషన్ కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్ శుక్రవారం విజ్ఞాన ప్రదర్శణ జరగే సానిమారయా పాఠశాల, జనగామ మున్సిపాల్టీ పరిదిలో రోడ్డు ఊడ్చే యంత్రాన్ని పరశీలించారు. జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శణ జరగనుండగా సాన్ మారియాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ గౌసియాబేగం, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రోడ్లు ఊడ్చే యంత్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమీనర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు

## కల్లు గీత కార్మిక సంఘం కమిటీలో ములుగు మండలానికి ఇద్దరికి అవకాశం

ప్రజాపక్షం/ములుగు:కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కమిటీ సభ్యులుగా మునిగాల సుధాకర్‌గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లు గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని మధుకర్ గౌడ్, సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ రాహుల్‌రాజ్



**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5వందల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు లక్ష మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తేమ శాతం వచ్చిన వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపుతున్నట్లు తెలిపారు. రవాణకు సంబందించిన వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, దాన్యం కోసం 67 రైస్‌మిల్లులు ట్యాగింగ్ చేశామని ఇంకా 20 మిల్లులు ట్యాగింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి అంచనాలకు మిచి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు. డిసెంబర్ నెలవరకు కొనుగోల్లు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా పటిష్ట కార్యాచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 70శాతం మంది రైతులకు నగదు జమ అయిందన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత పారదర్శకంగా గౌరవిస్తుందని, సన్న వడ్లకు బోనస్ చెల్లించే విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈసీజన్‌కు సంబందించి డబ్బులు జమవుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి




**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మెదక్ జిల్లాను బాల్య వివాహాలు జరగని జిల్లాగా మార్చాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి (డిడబ్ల్యూఓ) హేమభార్గవి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిడబ్ల్యూఓ ముఖ్యఅతిథిగా హాజరుకాగా డిఎల్‌పిఓ సాయిబాబా పాల్గొన్నారు. ఈసందర్భంగా డిడబ్ల్యుఓ మాట్లాడుతూ, బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అంగన్వాడి, ఆశ, పంచాయతీ కార్యదర్శి, డ్వాక్రా మహిళల కమిటీ పక్కగా పనిచేయాలన్నారు. 18ఏళ్ల లోపు బాలికల జాబితా తయారుచేసి ఎవరు ఏం చేస్తున్నారో గమనించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముద్దలు చదువు మానేస్తే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చదివించేలా కృషి చేయాలనీ, స్వయం ఉపాధి అవసరమైన శిక్షణ సైతం ఇవ్వాలన్నారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు. ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం చిన్నపిల్లలను తొట్టెలో వేసి బారసాల నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీత, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రామారావు, డాక్టర్ ఫర్నాజ్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు కమర్ సుల్తానా, లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ఐకెపి మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/తొర్రూరు :** బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిహార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపికే ప్రజలు పట్టం కట్టారనిబిజెపిజిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ అన్నారు. హార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలో బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ బీహార్‌లో మహిళలు పెద్ద ఎత్తున ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలిచారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని వికసిత భారత్ స్ఫూర్తితో వికసిత బీహార్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే కూటమి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్‌సిమోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, తూర్పాటి సాయి ముఖేశ్, రాజు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు సందీప్, కొండా యాకన్న, బిజెవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నవీన్, సురేశ్, రవి, భరత్, జగదీశ్, శోభారాణి, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఖరీఫ్ వరికోతలు..

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లాలో గత వారం పది రోజుల నుండి ఖరీఫ్ వరి పంట కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈసారి వరి పొలాలు ఎక్కువ దిగుబడి రాదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. నాటు వేసిన అప్పటి నుండి చివరి దశ వరకు వర్షాలు కురుస్తూనే ఉండడం వలన వరి పొలాలకు కమ్మ రోగం, దోమకాటు ఇలాంటి రోగాలు రావడం వలన వరి పొలాలు బాగా లేవని రైతులు వాపోతున్నారు. దేహానికి రైతే వెన్నుముక అని అంటారు కానీ దేశంలో రైతే వెనుకబడిన వారిని ఈ క ఆలంలో చెప్పవచ్చని రైతులు అంటున్నారు. నారు పోసినప్పటి నుండి కోత కోసే వరకు వేలల్లో పెట్టుబడి పెట్టి వర్షాలు పడడం వలన రోగాల బారిన పడ్డ వరి పొలాలు దిగుబడి రాక పెట్టన పెట్టుబడి రాకపోగా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు అప్పులపాలైన మరల ఆ రైతుకు పొలాల వల్లనే కడుపు నిండుతుందని ఆవేదనలతో అప్పు అయినప్పటికి పంట పొలాలు మరల సాగు చేస్తున్నారు. రైతుకు వేరే పని రాకపోక రైతు భూమిని ఫణంగా పెట్టుకొని జీననోపాధి గుడుపుతుంటారు. ఏది ఏమైనప్పటికి జిల్లాలో వరి పొలాలు ఎక్కువ దిగుబడి లేక రైతులు అప్పులు బారిన పడడం ఖాయమని, నష్టపోయిన పంటలకు ప్రభుత్వంనష్టపరిహారంఅందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నా రు.

## డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధి చాటుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన 280డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ ఇండ్లులేని నిరుపేదలతో కలిసి సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిగా హాజరైన నాగయ్య పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా కాకుండా పేదల పోరాటంగా చూడాలని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని అన్నారు. గత ఏడు నెలలుగా పేదలు డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దశలవారిగా పోరాటాలు నిర్వహించినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జనగామ, వరంగల్, హైదరాబాద్ సిటీలో అనేక డబుల్ బెడ్రూం ఇండ్లను పంచారని, వాటిని ఆదర్శంగా తీసుకొని తొర్రూరు పంపిణీ చేపట్టాలని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం నిరుపేదలు ఏడు నెలలుగా వివిధ రూపాల్లో ఉద్యమాలు చేపడుతున్నా పేదలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత, ఎస్ఎఫ్ఐ నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ బాలికల ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుమ, సీనియర్ నాయకులు టి.వెంకటేశ్వర్లు, శంకర్, శోభ, వరలక్ష్మి, అరుణ, శ్రీలత, షమీనా, అమీనా, నాగలక్ష్మి, రాధా, మంజుల, వసంత, స్వరూప, భాగ్య, సంధ్య, పుష్ప, లక్ష్మి, మంజుల, గౌసియా, ధర్మయ్య, కృష్ణ, శ్రీను, సురేశ్, అఖిల్ పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/రామాయంపేట:**పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు రకరకాల వేశాదారణలో వచ్చి ఆకట్టుకోవడం జరిగింది. వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేశారు. ఈసందర్భంగా చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితెందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ పుట్టి సురేష్, ఉపాధ్యాయులు వాసవి, అనిల్, శ్రీశైలం, మీనా, మౌనిక, సాగరిక, శ్రీనిత, సంధ్య, భావనలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్‌ను గెలిపించాయి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలుపుకు ముఖ్య కారణమని మాజీ ఎంపిటీసి మంచినీళ్ల దుర్గయ్య పేర్కొన్నారు .శుక్రవారం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం కాంగ్రేస్ పార్టీ అందిస్తున సంక్షేమ పథకాలను ప్రజలు కొనియాడుతున్నారని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.మరెన్నో సంక్షేమ పథకాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,రాబోవు రోజుల్లో మళ్లీ కాంగ్రేస్‌పార్టీ గెలుస్తుందని జూబ్లీహిల్స్ ప్రజలకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

## జూబ్లిహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయంతో సంబరాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జూబ్లిహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు టపాసులు కాల్చి, స్వీట్లుపంపిణి చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ జూబ్లిహిల్స్ గెలుపుతో కార్యకర్తలకు కొత్త ఉత్సాహం ఇచ్చిందన్నారు.మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

**బచ్చన్నపేట:** డిసిసిఅధ్యక్షులు, ని యోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల ఇంచార్జి హరిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మసూద్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్‌లో బై ఎలక్షన్ రిజల్ట్‌లో కాంగ్రెస అభ్యర్థి నవీన్ యాద్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన సతీష్ ఇటీవల మృతిచెందడంతో 2011 12 సంవత్సరానికి చెందిన తోటి మిత్రులు శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించి రూ.11వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, పాషా, పరుశరాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ బెటాలియన్ నూతన జిమ్ ప్రారంభం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో నూతన జిమ్ ఓపెన్ జిమ్ ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రారంభించారు అనంతరం బెటాలియన్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ వ్యవస్థ పనితీరును పరికరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి సితారాం అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్ వేణు గోపాల్ రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ శ్రీనివాస చారి భాస్కర్ స్వామి సాయిబాబు వెంకటేశ్వర్లు శ్రీధర్ అశోక్ ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం:మెదక్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మెదక్ :**మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలోని మిర్జాపల్లి,గజగట్లపల్లి చెరువులలో శుక్రవారం ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే రోహిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100 రాయితీ తో చేపపిల్లల పంపిణీ చేస్తుందన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభపరిణామంపేర్కొన్నారు. చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు



**ప్రజాపక్షం/జనగామ :**హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారం జనగామలోని సిఐటియు భవన్‌లో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వంగూరు రాములు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27 జనగామలో జరగే హమాలీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలన్నారు. సరుకుల ఎగుమతి, దిగుమతిలో హమాలీల పాత్ర కీలకమన్నారు. శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించకపోవడం వలన ప్రయోజనం ఉండడం లేదన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన హమాలీ కార్మికుడు మామిడాల అగులు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా నాయకులు అన్నెబోయిన రాజు, పొదల నాగరాజు, కొడెపాక యాకయ్య, బోరెల్లి సోమయ్య, మద్దూర్ యాదగిర, కొంగరి నరసయ్య, పెంటయ్య, కుల్ల రాంచందర్ , పెండ్ల భాస్కర్ పాల్గొన్నారు.

## జనగామలో కాంగ్రెస్ సంబురాలు



**ప్రజాపక్షం/జనగామ :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపొందడంతో జనగామలో కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసింది. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం ముందు బానాసంచా పేల్చి సుంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నవీన్‌యాదవ్ గెలుపుతో బిఆర్ఎస్ పనైపోయిందని చెప్పొచ్చునన్నారు. కేసీఆర్ కొడుకులు కేటీఆర్ రాజకీయ సన్యాసం తీసుకోవాలని, కార్ షెడ్‌కు వెళ్లడంతో ఇక ఇళ్లకు పరితం కావాలన్నారు. బిఆర్ఎస్ ఓటమి ముందే తెలిసి కేసీఆర్ ప్రచారానికి రాలేదన్నారు. బిఆర్ఎస్ అనేక జిమ్మిక్కులు వేసినా ప్రజలు నమ్మలేదన్నారు. ఇక బిజెపి డిపాజిట్ కోల్పొయిన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ శివరాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డినాయకులు పాల్గొన్నారు.

**జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో**

కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌టిసి చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు. స్వీట్లు పంచారు. నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు పునాది అన్నారు. తాను బోరబండ ఇంఛార్జీగా ఉండి మెజార్టీ సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అలీ ముద్దీన్, కమాలుద్దీన్, ముజ్జు, పాషా, సలీమ్, అబ్దుల్ మనన్, రజీ, ఇస్మాయిల్, రఫీ, మతీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి, పత్తి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక తహశిల్దార్‌కు రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ తుఫాన్‌తో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నీట మునగడం నేలరాలడం జరిగిందన్నారు.రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని ఆదుకోవాలన్నారు. వరి పంటకు ఎకరాకు రూ.40వేలు, పత్తి పంటకు రూ.60వేలు, మొక్కజొన్న పంటకు రూ.30వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్లయ్య, గాలయ్య, సుధాకర్, రవీందర్, బాలరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకోని చిల్డ్రన్స్ డే వుడుకలు ఘనంగా జరిగాయి.అయోధ్యపురం ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి విద్యార్థులకు వివిద రకాల కార్యక్రమాలను నిర్వహించారు.ఇందులో భాగంగా నాటకాలు నృత్యపోటిలు నిర్వహించారు. ఇందులో పాల్గొని గెలిచిన వారికి బమమతులను అందజేశారు.జడ్ పిహెచ్ ఎస్ తీగలవేణి ఉన్న పాఠశాలలో కూడా వేడుకలు జరిగాయి.అయోధ్యపురం యుపిఎస్ భూపతిపేట ఎంపిపి ఎస్ సీతానాగారం పాఠశాలలో చిల్డ్రన్స్ డే వుడుకలు ఘనంగా జరిగాయి.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల భద్రతే భరోసా కేంద్రం లక్ష్యం

### భరోసా సహాయకులు రమ్య తులసి,సుజాత



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**బాలల భద్రతే భరోసా కేంద్రం లక్ష్యమని భరోసా కేంద్రం సహాయకులు ఎం రమ్మ తులసి,ఎస్ సుజాత అన్నారు.శుక్రవారం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భకోపా కేంద్రం అందిచే సేవలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల వేధింపులకు హింసలు,వేధింపులకు గురైనప్పుడు భరోసా కేంద్రం లేదా 100 కు సమాచారం అందించాలని అన్నారు.గుడ్ టచ్,బ్యాడ్ టచ్,పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల్లో విద్య,విద్య, మానసిక ఆరోగ్యంపై వివరిస్తూ విద్య భవిశ్యత్తును తీర్చిదిద్దుతుందని అన్నారు.ఈ సందర్భంగా టిఎఫ్ యాప్, భరోసా కేంద్రం సేవలను వివరించారు. పాఠశాల విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి,టపాకాయలు పేల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ, ఈ ఎన్నిక కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సవాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు చల్లూరి మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీను, ముంజాల రవి, క్యాతరాజు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి అశోక్, కాసింపల్లి మాజీ సర్పంచ్ భూమయ్య, బౌతు రాజేష్, సమ్మయ్య గారు, జోరు వెంకటేశ్వర్లు, బాలరాజు, బౌతు రమేష్, గోగుల మదన్మోహన్, రవి, కంచర్ల సదానందం, ముత్యాల శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి నిబంధనలను సడలించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం /జనగామ :**సిసి నిబంధనలు పత్తి రైతులకు శాపంగా ఉన్నందున వెంటనే వాటిని సవరించాలని సిపిఎం జిల్లా కమిటి కోరింది. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సారథ్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులు వచ్చిన కొద్దిపాటి పత్తిని తీసుకొస్తే నానా నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతేడాది ఎకరాలకు 12 క్వింటాళ్లు దిగుబడి కాగా ఈ ఏడాది కేవలం నాలుగైదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి అయ్యిందని, ప్రభుత్వం ఏడు క్వింటాళ్లు మాత్రే విక్రయించడానికి అవకాశం కల్పించిందన్నారు. ఎల్1.ఎల్2, ఎల్3 విధానం వలన అన్ని మిల్లులకు పత్తి కొనుగోలు అవకాశం దక్కలేదన్నారు. గుండాల, మోత్కూర్, ఆలేరు రైతులు సైతం జనగామలో విక్రయించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, నాయకులు మంగ బీరయ్య, కొడిమల ప్రభాకర్, కర్రె సత్తయ్య, కొడిమల సిద్దులు పాల్గొన్నారు.